www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -33 శనివారం 3 మే 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

# అమరావతి ఒకశక్తి

- చిరకాల స్వప్నం
- అమరావతి సాకారం కాబోతోంది
- స్వర్ణాంధ్ర నిర్మాణానికి
- అమరావతి ఎంతో కీలకం
- అమరావతి అంటే ఒకనగరం కాదు...ఒక శక్తి
- ఇవన్నీ ఎపి ప్రగతికి..
- వికసిత్ భారత్‌కు పునాదులు
- అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నరగంగా ఆవిర్భవిస్తుంది
- చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట
- అమరావతికి అన్ని విధాలా
- అండగా ఉంటానని హామీ

2లో.

## అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ

## 60వేలకోట్ల పనులకు శంకుస్థాపనలు



ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు.



## సోనియా రాహుల్‌లకు ఢిల్లీ కోర్టు నోటీసులు

- నేషనల్ హెరాల్డ్ కేసులో నోటీసులు జారీ



2లో

## ఎసిబి కస్టడీకి మాజీ ఈఎన్‌సి హరిరామ్

అవకతవకలపై కూపీ లాగనున్న ఎసిబి

2లో.

## దోస్త్ నోటిఫికేషన్ విడుదల

### నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ



హైదరాబాద్, **మే 2 ప్రజావినికిడి:** తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి 'దోస్త్' నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మూడు విడతల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించారు. మొదటి దశలో మే 3 నుంచి 21 వరకు మొదటి ఫేజ్ దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. మే 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. మే 29న మొదటి ఫేజ్ సీట్ల కేటాయింపు చేస్తారు. రెండోదశలో మే 30 నుంచి జూన్ 8 వరకు దరఖాస్తుల స్వీకరణ చేపడతారు. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 13న సీట్ల కేటాయింపు ఉంటుంది. మూడోదశలో జూన్ 13 నుంచి 19 వరకు దరఖాస్తుల స్వీకరణ. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 23న సీట్ల కేటాయింపు పూర్తి చేస్తారు. జూన్ 30 నుంచి డిగ్రీ కళాశాలల్లో తరగతులు ప్రారంభం అవుతాయి.

## తీర్పు కోసం వత్తిడి చేయొద్దు

### గ్రూపు1 నియామకాలపై హైకోర్టు




## ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు..

ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు..
ఈనెల 5 నుంచి 20వ తేదీ వరకు 28 మండలాల్లో భూభారతి..

**నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు**
**జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ లో**
**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



**(హైదరాబాద్): మే 2 ప్రజావినికిడి:** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ.హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు

# ప్రతీకార చర్య ఏది?

- మోడీ చిత్తశుద్ధిపై సిడబ్లూసి సందేహాలు
- పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల వేళ..
- కేంద్రప్రభుత్వ నిర్ణయం విస్మయకరం
- ఇప్పటి వరకు ఎటువంటి ప్రతిపాదనలు
- రాలేదు కేంద్రం వెంటనే స్పందించి
- పాక్‌ను ఏకాకిని చేయాలి
- జాతియావత్తు సమైక్యంగా స్పందిస్తుంది
- ఇది రాజకీయాలకు సమయం కాదు
- విద్వేషకర, విభజిత రేఖలకు దిగరాదు
- భారత్ ఐక్యంగా నిలుస్తుందని చాటి
- చెబుదాం తక్షణ చర్యతోనే ఉగ్రవాదానికి
- తగు జవాబు సిడబ్లూసిలో తీర్మానం



న్యూఢిల్లీ **మే 2 ప్రజావినికిడి::** పహల్గాం ఉగ్రదాడులు తరువాత పాకిస్థాన్‌తో తెగిన దౌత్య సంబంధాలు, దేశంలో కులగణనకు కేంద్ర నిర్ణయం వంటి కీలక పరిణామాల మధ్య శుక్రవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ జరిగింది. చివరిలో పహల్గామ్ పేరిట తీర్మానం వెలువరించింది. పార్టీకి చెందిన ఈ అత్యంత సమున్నత విధాన నిర్ణయాక విభాగం అయిన సిడబ్లుసి భేటీకి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జు న ఖర్గే సారధ్యంలో సమావేశం జరిగింది. ముందుగా పహల్గాం ఉగ్రదాడి , అనంత ర పర్యవసానాలపై కార్యవర్గం దృష్టి సారించింది. పహల్గాం ఉగ్రదాడి జాతీయ భద్రతకు సంబంధించి అత్యంత కీలకం. ఈ విషయంలో భారత ప్రభుత్వం తీసుకునే ఎటువంటి కీలక నిర్ణయం అది ఎంత తీవ్రతరమైనా తమ పార్టీ మద్దతు పూర్తిగా ఉంటుంది. జాతీయ భద్రతా రక్షణ విషయాలలో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాం గ్రెస్ వ్యవహరిస్తుందని ఖర్గే మీడియాకు తెలిపారు.



## కాళేశ్వరంపై ఎన్‌డిఎ నివేదిక అధ్యయనానికి ఐదుగురితో కమిటీ

హైదరాబాద్: **మే 2 ప్రజావినికిడి:** కాళేశ్వరం ప్రా జెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఎ) నివేదికను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో ని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిలపై నే షనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఎ) నివేది క అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు ఉన్నతాధికారులతో కమిటిని ఏర్పాటుచేసింది. ఈమేరకు నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జ ఉత్తర్వులు జారీచేశారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన అధ్యయన కమిటిలో నీటిపారుదలశాఖ ఈఎన్‌సి(జనరల్), ఈఎన్‌సి(ఒఅండ్‌ఎం), రామగుండం చీఫ్ ఇంజినీర్, చీఫ్ ఇంజినీర్ సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్, చీఫ్ ఇంజినీర్ క్వాలిటీ కంట్రోల్ ఉన్నారు. కమి టిలోని ఈ ఐదుగురు అధికారులు స్వయంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిలను సం దర్శించి నిశితంగా పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించింది. బ్యారేజిల పరిరక్షణ, స్ట్రక్చరల్ ఇంటిగ్రిటిలను ప్రత్యేకంగా పరిశీలించాలని, సమగ్రంగా అధ్యయన నివేదికను ప్రభుత్వానికి అందించాలని స్పష్టం చేసింది.

# అమరావతి ఒకశక్తి

**అమరావతి మే 2 ప్రజావినికిడి:**
ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ–కి కొత్త అధ్యాయం మొదలైందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు– చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ–అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే




సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు– అందిస్తుందని అన్నారు.ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ–, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుందని చెప్పారు. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు–అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు– సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీ–మాల్ అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది.
దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు అని ప్రధాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదికపై కేంద్రమంత్రులు వర్మ, చంద్రశేఖర్, రామ్మోమన్ నాయుడు, గవర్నర్ నజీబ్, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్,మంత్రులు లోకేశ్, కేశవ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు..

**(మొదటి పేజి తరువాయి)**
ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు.
తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం నాడు చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి,ఇందిరమ్మ ఇళ్లు,నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు,ఎస్.పి లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.
అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్–1,లిస్ట్–2,లిస్ట్–3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు.
5 నుంచి 20వ తేదీవరకు..
గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు.పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు,1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు.
ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని,అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు,పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు.
నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు
విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.
పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ %ౘ% ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.ఈ సమావేశం లో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్,హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్,సి.సి.ఎల్.ఎ డైరెక్టర్ మకరంద్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి,వి.పి.గౌతమ్, లా%ౘ% ఆర్డర్ డిఐజి మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియా రాహుల్‌లకు ఢిల్లీ కోర్టు నోటీసులు

**- నేషనల్ హెరాల్డ్ కేసులో నోటీసులు జారీ**

న్యూఢిల్లీ, **మే 2 ప్రజావినికిడి:**
నేషనల్ హెరాల్డ్ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈడీ దాఖలు చేసిన కేసులో వీరిద్దరికీ కోర్టు నోటీసులు పంపింది. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటుకు సమాధానం ఇవ్వాలని వారిద్దరికి కోర్టు జారీ చేసిన నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణ మే 7వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈడీ ఇటీవల దాఖలు చేసిన ఛార్జిషీట్ విచారణ సమయంలో ప్రతివాదుల వాదనలు వింటామని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు.కొత్త చట్ట నిబంధనల ప్రకారం నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. ఈ నేపథ్యంలో విచారణకు హాజరయ్యేలా వారికి నోటీ–సులు ఇవ్వాలని ఈడీ ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. బిజెపి నేత సుబ్రమణ్య స్వామి జూన్ 2014లో దాఖలు చేసిన ప్రైవేట్ క్రిమినల్ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు స్వీకరించింది. ఆ తర్వాత ఈ కేసులో 2021లో ఈడీ దర్యాప్తు అధికారికంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఛార్జిషీట్‌పై న్యాయబద్ధమైన విచారణ జరిగే సమయంలో ఎప్పుడైనా అవతలి పక్షంవారు తమ వాదనలు వినిపించే హక్కు ఉంటుందని ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నే అన్నారు. దీనిపై తదుపరి విచారణను మే8కి వాయిదా వేస్తున్నట్లు–పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. కాబట్టి విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ (ఊ÷ఎస–।ప।ష ఉస।–షుసశష।).. అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ(÷ఎశ ఏశర), రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఆస్తులున్న ప్రాంతాల్లో (దిల్లీ, ముంబయి, లఖ్‌నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించింది. కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు– ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లెయింట్ దాఖలు చేశారు. దీనిపై కోర్టు విచారణ చేపట్టింది.

# ఎసిబి కస్టడీకి మాజీ ఈఎన్‌సి హరిరామ్

**అవకతవకలపై కూపీ లాగనున్న ఎసిబి**

హైదరాబాద్, **మే 2 ప్రజావినికిడి:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అవకతవకల కేసులో చంచల్ గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఈఎన్‌సి భూక్య హరిరామ్ ను ఏసీబీ అధికారులు ఐదు రోజులకస్టడీకి తీసుకున్నారు. ఈ నెల 6వ తేదీ వరకు హరి రామ్‌ను ఏసీబీ అధికారులు విచారించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో హరి రామ్ కీలకంగా వ్యవహరించారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విధుల నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కాలేశ్వరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ చీఫ్ ఈఎన్‌సీ హరి రామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిసిన అనంతరం ఆయనను పోలీసులు జడ్జి ముందు ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. దీంతో ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించారు. సుమారు రూ. 200 కోట్లకుపైగా అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లు– ఏసీబీ అధికారులు గుర్తించారు. హరి రామ్ ఇంటితోపాటు– ఏకకాలంలో బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏక కాలంలో 14 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు. గజ్వేల్‌లో భారీగా అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. మార్కుర్‌లో 28 ఎకరాల భూమి, కొండాపూర్ షేక్స్‌పేట్, శ్రీనగర్, మాదాపూర్ ప్రాంతాల్లో ఖరీదైన ఫ్లాట్లను ఏసీబీ అధికారులు గుర్తించారు. పటాన్ చెరువులో 20 గుంటల భూమి, ఆరెకరాల మామిడి తోట, ఫామ్ హౌస్‌ను గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సీ భూక్యా హరిరామ్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టు అయిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల మార్పు వ్యవహారంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని, ఇందులో హరిరామ్ కీలకపాత్ర పోషించారనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. మరోపక్క, కాళేశ్వరం ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ నివేదిక ఇటీవల వెలువడింది. ఈ నేపథ్యంలో హరిరామ్ ఇల్లు, జలసౌధ కార్యాలయం, హరిరామ్ బంధువులు, స్నేహితులకు సంబంధించిన ఇళ్లు సహా 14 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ సోదాల్లో ఏసీబీ అధికారులు కళ్లుచెదిరే ఆస్తులను గుర్తించారు. ఏసీబీ ప్రకటన ప్రకారం.. హరిరామ్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న మర్కూక్ మండలంలోనే 28 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అలాగే, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వాణిజ్య స్థలం ఉంది. అంతేకాక, హైదరాబాద్‌లోని షేక్‌పేట్, కొండాపూర్‌లో విల్లాలు, మాదాపూర్, శ్రీనగర్‌కాలనీ, నార్సింగ్‌లో ఫ్లాట్లు– ఉన్నాయి. పటాన్‌చెరులో 20 గుంటల భూమి, శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్ ఇళ్లు కూడా ఉన్నాయి.

# ప్రతీకార చర్య ఏది?

- **పహల్గామ్ ఉగ్రదాడి, కులగణనపై ఖర్గే కీలక వ్యాఖ్యలు**
- **కులగణన కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ హర్షం**



పహల్గామ్ ఉగ్రదాడి జరిగి చాలా రోజులు గడుస్తున్నప్పటికీ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నిరోధించేందుకు ప్రభుత్వం వద్ద స్పష్టమైన వ్యూహం కొరవడిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ప్రధానంగా రెండు అంశాలపై చర్చించినట్లు ఖర్గే తెలిపారు.కులగణనపై తమ డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించడంపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు చెప్పారు. ప్రజా సమస్యలపై నిజాయతీగా పోరాడితే, మొండి ప్రభుత్వమైనా తలవంచక తప్పదని రాహుల్ గాంధీ నిరూపించారని పేర్కొన్నారు. అయితే, కులగణన ప్రక్రియ పూర్తయ్యేంత వరకు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతించినప్పటికీ, దానిని ప్రకటించిన సమయం మాత్రం ఆశ్చర్యానికి గురిచేసిందని ఖర్గే వ్యాఖ్యానించారు. తమ పార్టీ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గిందని, అయితే ఈ నిర్ణయం వెనుక ఉద్దేశాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన అన్నారు.పహల్గామ్ ఉగ్రదాడి అనంతర పరిస్థితులు, భద్రతా వైఫల్యాలపై కూడా సమావేశంలో చర్చించినట్లు వెల్లడించారు. దేశ ఐక్యత, సమగ్రతకు భంగం కలిగించే ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఉగ్రవాదంపై పోరులో కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీతో పాటు విపక్షాలన్నీ మద్దతుగా నిలుస్తాయని మరోసారి స్పష్టం చేశారు.ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను రాహుల్ గాంధీ పరామర్శించారని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని, మృతులకు అమరవీరుల హోదా కల్పించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. దేశ భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ఉగ్రవాదాన్ని సమష్టిగా ఎదుర్కోవాలని సీడబ్ల్యూసీ అభిప్రాయపడినట్లు ఖర్గే వివరించారు

## తీర్పు కోసంవత్తిడి చేయొద్దు

**గ్రూపు1 నియామకాలపై హైకోర్టు**

హైదరాబాద్: **మే 2 ప్రజావినికిడి:** గ్రూపు1 నియామకాలపై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. వచ్చే జూన్ 11వ తేదీ వరకు గ్రూపు1 నియామకాలపై స్టే కొనసాగిస్తున్నట్లు పేర్కొంది. తదుపరి విచారణ జూన్ 11వ తేదీకి వాయిదా వేసింది. కాగా, గ్రూపు%–%1 పరీక్ష ల్లో అవక తవకలు జరిగాయని ఆరోపిస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. 19 మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఒక నిరుద్యో గ అభ్యర్థి పరీక్షల్లో అక్రమాలు జరిగాయని పేర్కొం టూ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై వి చారణ జరిపిన హైకోర్టు నియా మకాలపై స్టే విధిం చింది. తుది తీర్పు వెలువడే వరకు నియామక పత్రా లు ఇవ్వకూడదని స్పష్టం చేసింది. శుక్రవారం పిటిషనర్ల తరపున న్యాయ వాది రచనారెడ్డి, టిజి పిఎస్‌సి తరపున న్యాయవాది రాజశేఖర్ తమ వాదనలు వినిపించారు. రీకౌంటింగ్‌లో ఓ అభ్యర్థికి 60 మార్కులు తగ్గాయని రచనారెడ్డి కోర్టుకు తెల పడంతో ఆ అభ్యర్థి జవాబు పత్రాలు కోర్టుకు సమర్పించాలని న్యాయమూర్తి ఆదేశించారు.తదుపరి విచారణలో సమర్పి స్తామని టిజిపిఎస్‌సి తరపు న్యాయవాది రాజశేఖర్ కోర్టుకు తెలిపారు. వెకేషన్‌లోగా స్టేపై నిర్ణయం తీసుకోవాలని డివిజన్ బెంచ్ చెప్పిందని టిజిపి ఎస్‌సి కోర్టుకు వెల్లడిం చింది. కాగా, విచారణను వేగంగా ముగించలేమని జస్టిస్ నామవరపు రాజేశ్వరరరావు పేర్కొన్నారు. వేలాది మందికి సంబంధించిన విషయం గనుక తొందరపడొద్దని, వెంటనే తీర్పు కావాలని ఒత్తిడి చేయొద్దని టిజిపిఎస్‌సికి సూచించారు. అనం తరం విచారణను జూన్ 11కు వాయిదా వేశారు. గ్రూప్1 పిటీషన్‌పై విచారణను జూన్ 11వ తేదీన చేపట్టి తర్వాత తీర్పు చెప్పనుంది. అప్పటి వరకూ స్టే కొనసాగ నుండటంతో నియామకాలు నిలిచిపోయాయి. గ్రూప్1 నియామకాలపై స్టేను ఎత్తివేయాలని టిజిపిఎస్‌సి హైకోర్టును ఆశ్రయించింది. అయితే ఈ పిటీషన్‌పై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పిటీషన్ వేయడంతో హైకోర్టులో తిరిగి స్టేను కొనసాగించాలని నిర్ణయించింది. మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులో నిబంధనలు అనుసరించలేదని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించ డంతో డివిజనల్ బెంచ్ స్టే విధించింది.

## డా.పెరియా గజేందర్ బాబు పదవి విరమణ ఆత్మీయ అభినందన సభలో

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్...





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి గాజులరామారంలో శ్రీచిత్తరమ్మ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన డా.పెరియా గజేందర్ బాబు పదవి విరమణ ఆత్మీయ అభినందన సభలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డా.పెరియా గజేందర్ బాబు దంపతులను పుదీనామాల,శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ,1985 లో గజేందర్ బాబు గాజులరామారం ట్విట్టర్ గా ఉద్యోగం పొంది.దాదాపు 30 సంవత్సరాలు తన సేవలను నియోజకవర్గ ప్రజలకు అందించారాని గుర్తు చేశారు.నాలుగు సంవత్సరాలు ఇంటలిజెన్స్ లో పనిచేసారు ఆయా వృత్తులల్లో తను నిజాయితీగా పని చేసారన్నారు.ప్రస్తుతం ఎస్ఎస్ గా పదవి విరమణ స్వీకరిస్తూ కూడ పేద,మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసి సహా ఉద్యోగులు,బంధు మిత్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలతో ఉజ్వల భవిష్యత్తు

### : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల విడుదలైన ఎస్.ఎస్.సీ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభతో విజయఢంకా మోగించిన "త్రివేణి స్కూల్ పాఠశాల విద్యార్థులు" బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలువగా,పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు భరత్ రాథోడ్ (590), శ్రీహిత(583),విద్యా చైత్ర(577), అమృత(576), శ్రీశాంత్ (575),వరుణ్ కుమార్(570) లను ఎమ్మెల్యే అభినందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ,ఉత్తమ ఫలితాలతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్న త్రివేణి స్కూల్ విద్యార్థులకు నా ఆశీస్సులు. యాజమాన్యానికి నా అభినందనలు.ఈ కార్యక్రమంలో సి ఎస్ ఓ సుబ్బారావు,సిఆర్ ఓ వెంకట్రావు ప్రిన్సిపల్ శివకీర్తన వైస్ ప్రిన్సిపాల్ నళిని క్యాంపస్ ఇంచార్జి క్రాంతి,చిన్నారావు, వనిత,మీనా తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా గడ్డమీది అనురాధ గౌడ్..



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
నేషనల్ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా గడ్డమీది అనురాధ గౌడ్ ను హైదరాబాద్ బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య చేతులు మీదుగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనురాధ గౌడ్ తెలంగాణ గౌడ సంఘం మహిళా అధ్యక్షురాలుగా గత 30 ఏండ్ల నుండి కొనసాగుతున్నారు. 40 ఏండ్ల నుండి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో క్రియా శీలక కార్యకర్తగా రాణిస్తున్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు,గౌడ మహిళలు,బీసీ మహిళల అభివృద్ధి కోసం ఆమె నిరంతరం శ్రమిస్తున్నారు. తనకిచ్చిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని అన్నారు.ఈ సందర్భంగా అనురాధ గౌడ్ ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శికి అభినందనలు తెలిపిన టీఎన్జీవోస్..



**ప్రజావినికిడి, (నాంపల్లి):** తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన కె. రామకృష్ణారావును తెలంగాణ టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం హుస్సేని (ముజీబ్) ల ఆధ్వర్యంలో టీఎన్జీవో ప్రతినిధుల బృందం కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు మాట్లాడుతూ, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సీఎం వంత్ రెడ్డి,క్యాబినెట్ మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని అలాగే పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.రాష్ట్రంలో పనిచేస్తున్న 13.50 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయ,కార్మిక, గెజిటెడ్ అధికారుల, పెన్షనర్ల,కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పక్షాన పూర్తి సహకారం అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే.లక్ష్మణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎస్.విక్రమ్ కుమార్,కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, ఖలీద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతులు కల్పించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది

### : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్,డి. పోచంపల్లి,బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వసతులైన నీరు,భూగర్భ డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. వేసవికాలంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మంచినీరు సరఫరా సరిగా లేదని దీంతో మంచినీరు లేక వద్ద గొంతెండుతోందని అన్నారు.విద్యా సంవత్సరం మధ్యలో ఉండడంతో నగరంలోని వివిధ ప్రాంతాలలో ఉంటున్న వారు మెల్ల మెల్లగా కొందరు కొందరుగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి మారుతున్నారని, మరోపక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతులు కల్పించలేక ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఇళ్లలోని లబ్ధిదారులకు నోటీసులు జారీ చేస్తూ వేధిస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ,ప్రతి పేదవారు ఆత్మగౌరవంగా బ్రతకాలనే ఆలోచనతో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ సముదాయాల వద్ద మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, డిమాండ్ కు తగ్గ మంచినీటి సరఫరా లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించాల్సిన ప్రభుత్వం నోటీసులు జారీ చేస్తూ ఇబ్బందుల గురి చేస్తున్నారన్నారు. అనంతరం మౌలిక వసతుల కల్పనపై అధికారులతో ఫోన్ లో మాట్లాడిన బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత,పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్,సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన చారిత్రక నిర్ణయం

### బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య.. మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బీజేపీ నేతలు..

### మెజారిటీ ప్రజలకు న్యాయం చెయ్యాలన్నది మోదీ సంకల్పం..వెంకటేష్ గుప్తా.



ప్రజావినికిడి,(షాద్ నగర్):
పరుఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్షీరాభిషేక కార్యక్రమం, దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలనే బీజేపీ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పిట్టల సురేష్ నేతృత్వంలో నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించబడింది.కార్యక్రమానికి హాజరైన షాద్‌నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందె బాబయ్య,జిల్లా అధికార ప్రతినిధి వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ చేసిన కులగణన ఉట్టిదే అది సామాజిక న్యాయం కోసం కాదు, వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు చేసిన డ్రామా.కానీ దేశవ్యాప్తంగా నిజమైన కులగణన చేయడానికి మోదీ దృష్టి పెట్టారు.70 ఏళ్లుగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీకి అప్పట్లో అది గుర్తుకు రాలేదా? ఎందుకు చేయలేకపోయారు? అప్పుడెలా మౌనంగా ఉన్నారు?"సమాజంలో పేద,వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసేందుకు కులగణన అనివార్యం.కానీ గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆత్మవంచనగా వ్యవహరించింది. దశాబ్దాలపాటు పాలనలో ఉన్నప్పటికీ, ఒకసారి కూడా కుల గణన గురించి ఆలోచించలేదు. ఇప్పుడైతే మేము చేపడితే కుట్రలు చెబుతారు.విమర్శలు చేస్తారు.కాంగ్రెస్ నేతలకు ప్రజల కష్టాలపై శ్రద్ధ లేదు. కేవలం ఓట్లు,కుటుంబ హితమే వాళ్ల అజెండా.అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.ప్రధాని మోదీ నాయకత్వం లో దేశం సామాజిక సమానత్వం వైపు కదులుతోంది.ఇది ప్రజల గుండెల్లో చోటు చేసుకునే నాయకత్వం.ఈ నిర్ణయం ద్వారా మన ప్రభుత్వం బలమైన సంకల్పాన్ని నిరూపించింది.అని వారు పేర్కొన్నారు.కేవలం ఎన్నికల ముందు నాటకాలు వేసే పార్టీలు ఇప్పుడు బీజేపీ జెన్యూన్ నిర్ణయాలపై బూతులు మాట్లాడుతున్నాయి. కానీ ఈసారి ప్రజలు చూస్తున్నారు మోదీ నాయకత్వం ప్రజల న్యాయ పోరాటానికి ఆయుధంగా మారుతోంది.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి అశోక్,జిల్లా కౌన్సిల్ మెంబర్ కురుమయ్య, బీజేపీ నాయకుడు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై మోదీ సంకల్పానికి మద్దతుగా నినాదాలు చేశారు.

## షాద్ నగర్ కోర్టులో "అఘోరీ" శ్రీనివాస్..!

### మరో 14 రోజులు రిమాండ్ ను పొడిగించిన న్యాయమూర్తి..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మహిళా సినీ నిర్మాతను మోసగించిన కేసులో అఘోరీని మోకిల పోలీసులు అరెస్టు ఇటీవల అరెస్టు చేసి జైలుకు తరలించిన విషయం విధితమే.
అయితే 14 రోజుల రిమాండ్ ముగిసిపోవడంతో మరోసారి మోకిలా పోలీసులు అఘోరిని చేవెళ్ల కోర్టుకు తీసుకువచ్చారు.
చేవెళ్ల కోర్టు ఇన్చార్జి కొత్త రవి షాద్ నగర్ కోర్టులో నూతనంగా బాధ్యతలు స్వీకరించడంతో పోలీసులు ఇంచార్జ్ న్యాయమూర్తి కొత్త రవి విధులు నిర్వహిస్తున్న షాద్ నగర్ కోర్టుకు తీసుకువచ్చారు. ఇక్కడ పోలీసులు అఘోరిని కోర్టులో ప్రవేశపెట్టడంతో న్యాయమూర్తి కొత్త రవి అఘోరికి రిమాండ్ విధిస్తూ మరో 14 రోజులు పొడిగించారు. దీంతో అఘోరిని చంచల్గూడా జైలుకు పోలీసులు తరలించారు.షాద్ నగర్ కోర్టుకు అఘోరిని తీసుకువస్తున్నారని తెలియడంతో మీడియా ప్రతినిధులు అక్కడికి చేరుకున్నారు.ఆమెతో మాట్లాడే ప్రయత్నం చేసినప్పటికీ పోలీసులు అనుమతించలేదు. రిమాండ్ పొడిగించగానే ఆమెను ప్రత్యేక వాహనంలో చంచల్గూడా జైలుకు తరలించారు.ఇటీవల అఘోరీ కారులో హరిద్వార్ వెళ్తుండగా పోలీసులు ఉత్తరప్రదేశ్‌లో అదుపులోకి తీసుకున్నారు.అక్కడి నుంచి నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అఘోరీని ఏసీపీ రమణగౌడ్ ఆధ్వర్యంలో రెండు గంటలపాటు విచారించాక చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం చేవెళ్ల కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరుచగా, న్యాయమూర్తి 14రోజుల రిమాండ్ విధించడంతో సంగారెడ్డి జిల్లా కంది సబ్‌జైలుకు తరలించారు.అంతకు ముందు అఘోరీని ఏ బ్యారక్‌లో ఉంచాలో తేల్చుకోలేక కంది జైలు అధికారులు తలలు పట్టుకున్నారు.వైద్య పరీక్షల అనంతరం తిరిగి జైలుకు పంపించారు.ప్రస్తుతం మరో 14 రోజులు షాద్ నగర్ కోర్టు రిమాండ్ పొడిగించడంతో చంచల్ గూడ జైలుకు తరలించారు.

## నూతన ఆలయ నిర్మాణ పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
జడ్జెస్ కాలనీ ఫేస్ వన్ లో వేంచేసిన శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ బంగారు పోచమ్మ తల్లుల దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల నాల్గవ తేదీన దేవాలయం పునర్నిర్మాణం పనుల్లో భాగంగా నూతన ఆలయ నిర్మాణ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేతుల మీదుగా జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్జెస్ కాలనీ అధ్యక్షులు అంజయ్య గౌడ్,కార్యదర్శి బాలయ్య,కోశాధికారి రంగారెడ్డి పలు దేవాలయాల కమిటీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నగరంలో పర్యటించనున్న అందాలభామలు

**మే 2 ప్రజావినికిడి:**




ప్రపంచ సుందరి పోటీలకు వేదిక కానున్న హైదరాబాద్‌లో పోలీసులు భద్రను కట్టుదిట్టం చేశారు. 120 దేశాలకు చెందిన అందాల భామలతో పాటు ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో నగరంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోటీల్లో ఎలాంటి అప్రశృతి దోర్లకుండా ఉండేందుకు పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే కొందరు పోటీదారులు నగరానికి వచ్చారు. మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు వేడుకులు నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ పెంచేలా వైభవంగా వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించడంతో ఎక్కడా లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. సుమారు 120దేశాలకు చెందిన పోటీదారులు హైదరాబాద్‌కు రానున్నారు. కొందమంది ఇప్పటికే నగరానికి వచ్చా వారికి కేటాయించిన హొటళ్లలో బసచేశారు.ప్రపంచ సుందరీ పోటీదారుల చైర్‌పర్సన్, సిఈఓ జూలియా ఎవెలిన్, మిస్ వరల్డ్ అధికారిణి కెర్రీ తదితరులకు శుక్రవారం శంషాబాద్ ఎయిర్ పోర్టులో అధికారులు స్వాగతం పలికారు. మిగతా వారు దశలవారీగా నగరానికి రానున్నారు. ప్రపంచ సుందరీలతో నగరంలో హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నారు. ఇందులోభాగంగా చార్మినార్, గోల్కొండ తదితర చారిత్రాత్మక ప్రదేశాలను సుందరీమణులు సందర్శించనున్నారు. నగరంలోని రామోజీ ఫిలీ సిటీ, ఆస్పత్రులు, తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించనున్నారు. ట్యాంక్‌బండ్‌పై ప్రతి ఆదివారం ఏర్పాటు చేసే సండే ఫండే కార్నివాల్‌ను సందర్శించనున్నారు. పోటీల్లో పాల్గొనే వారు నగరంలోని పలుప్రాంతాల్లో పర్యటించనున్న నేపథ్యంలో పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే సుందరీమణులు బస చేసే స్టార్ హొటళ్ల వద్ద ఇప్పటికే పోలీసులను భద్రత కోసం మోహరించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## ప్లాట్ ఇప్పిస్తానని నమ్మించి.. చంపుతానని బెదిరించి కారు అద్దాలు పగులగొట్టి

# 560000/- నగదును కాజేసిన నేరస్తులను అరెస్టు చేసిన శంషాబాద్ సిసిఎస్ షాద్ నగర్ పోలీసు..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
కేసు యొక్క ముఖ్య విషయమేమనగా ఫిర్యాది రొయ్యల మల్లేశ్ తేదీ: 27.04.2025 సమయం 11 గంటలకు ఫిర్యాది స్నేహితుడు అయిన చింతోజు శ్రీధర్ కాల్ చేసి షాద్ నగర్ లో ని విట్యాల గ్రామ శివారు లో సువర్ణ కుటీర్ వెంచర్ లో ఒక ప్లాట్ అమ్మకానికి ఉంది అని చెప్పగా ఫిర్యాది దానికి సరే అని చెప్పి అదే రోజు ఫిర్యాది అలాగే అతని స్నేహితులను తీసుకొని బ్రీజా కారు లో రూ.5,60000/-ప్లాట్ అడ్వాన్స్ కోసం పెట్టుకొని హైద్రాబాద్ నుండి షాద్ నగర్ కారు లో రాగా శ్రీధర్ అనే వ్యక్తికి కాల్ చేయగా శ్రీధర్ అనే వ్యక్తి తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు బైక్ మీద మా దగ్గరికి వచ్చి మాతో పాటు రండి అని చెప్పగా మేము బ్రీజా కారు లో వాళ్ళను అనుకరించినాము విట్యాల విలేజ్ శివారు, సువరణ కుటీర్ వెంచర్ లోకి వెళ్ళగానే బైక్ మీద వచిన్న ముగ్గురు వ్యక్తులు మా కారు కు పెద్ద రాళ్ళు అడ్డము పెట్టి కారు యొక్క అద్దాలు రాళ్ళతో పగులగొట్టి కారు లో ఫిర్యాది ప్లాట్ కోసం తీసుకొచ్చిన 5,60000/-డబ్బులను గుంజుకొని ఫిర్యాది మరియు అతడి స్నేహితులను రాళ్ళతో మరియు చేతులతో కొట్టి ఎవరికైనా చెప్తే చంపుతాము అని బెదిరించి అక్కడి నుండి పారిపోయారు అని షాద్ నగర్ పిఎస్ లో తేదీ: 29.04.2025 రోజు ఫిర్యాదు చేయగా ఇ విషయం లో కేసు నమోదు చేయడం జరిగింది.
కేసు దర్యాప్తు లో బాగంగా తేదీ 01.05.2025 నాడు ఇట్టి కేసును సిసిఎస్ శంషాబాద్ షాద్ నగర్ పోలీసు టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా కేసును ఛేదించి




నిందితులు అయిన చింతోజు శ్రీధర్ మరియు శ్రీధర్ లను అరెస్టు చేసి విచారించగా నిందితులు వాళ్ళు ముందుగా అనుకున్న దాని ప్రకారం చింతోజు శ్రీధర్ యొక్క స్నేహితుడు ఐనా మల్లెశ ను ఏదో రకంగా మోసం చేసి అతడి వద్ద నుండి డబ్బులు గుంజుకొని వెళ్లిపోవాలి అని అనుకున్నారు. నిందితులు ఐనా శ్రీధర్ మరియు అతని స్నేహితులు ఫిర్యాది దగ్గరి నుండి అతనిని చంపుతామని బెదిరించి ఫిర్యాది దగ్గర ఉన్న 5,60000/-గుంజుకొని పారిపోయినాము ఒప్పుకునారు. నిందితుల వద్ద నుండి షాద్ నగర్ పోలీసులు షాద్ నగర్ కేసు కు సంబంధించిన .2,70000/- రూపాయలు నిందితుల వద్ద నుండి స్వాధీనపర్చుకొని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనైనది.
శంషాబాద్ డి సి పి రాజేశ్,అడిషనల్ డిసిపి రామ్ కుమార్, సైబరాబాద్ క్రైమ్స్ డి సి పి ట ఎల్ సి నాయక్ ఐ పి ఎడ్ ఎ సి పి శేషంక్ రెడ్డి,సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ పవన్,సి సి ఎస్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ అవినాష్ బాబు మరియు వారి సిసిఎస్ స్టాఫ్ మరియు షాద్ నగర్
ఎ సి పి సిఎచ్. శ్రీరంగస్వామి పర్యవేక్షణలో కె




విజయ్ కుమార్,ఇన్ స్పెక్టర్,ఆధ్వర్యంలో కేసు విచారణాధికారి ఎస్ వెంకటేశ్వర్లు డి ఐ, క్రైమ్ డి ఎస్ ఐ శివ రెడ్డి క్రైమ్ టీం పిసిఎస్-మోహన్, కర్ణాకర్,జాకీర్ రాజు అలాగే రఫీ కేసు ను ఛేదించడం లో కీలక పాత్రపోషించినారు, మరియు వారికి తగిన రివార్డ్ లను పై అదికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుంది.

**నిందితుల వద్ద నుండి స్వాధీనపర్చుకున్న వస్తువులు..**
రూ. 2,70000/
రెండు మొబైల్ ఫోన్లు
హొూండా షైన్ Br.No: AP-53-EX-9041
రూ.3,50,000/-
నిందితుల వివరములు:
ఎ1-చింతోజు శ్రీధర్ S/o ముకుందం చారి, వయస్సు: 33 సంవత్సరాలు, కులం: మెకానిక్, BC-B(చారి) R/o సాయిప్రియ కాలనీ, షాద్‌నగర్ టౌన్.
ఎ2-నాగేశ్వరము శ్రీధర్ S/o లేట్ గంగాధరము, వయస్సు:39 సంవత్సరాలు, కులం: ఎస్టి (ఎరుకలి), : మూవీ డైరెక్టర్, R/o H. No: 8-3, 299/ఎ%/43, హైలమ్ కాలనీ, వెంకటగిరి, యూసుఫ్‌గూడ, హైదరాబాద్.

## ఎల్బీనగర్ లో సమ్మర్ మేళా 2025 అండర్ వాటర్ ఫిష్ టన్నల్ ఎగ్జిబిషన్ ప్రారంభం




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**ఎల్బీనగర్ నియోజకవర్గం లోని కామినేని హాస్పటల్ సమీపంలో ఉన్నటువంటి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ మోయిన్ అలీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన సమ్మర్ మేళా 2025 అండర్ వాటర్ ఫిష్ టన్నల్ ఎగ్జిబిషన్ జూన్ వరకు కొనసాగనున్నది.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ మోయిన్ అలీ మాట్లాడుతూ,ఈ ఎగ్జిబిషన్ లో గుజరాతి డ్రెస్సెస్ పంజాబీ రెడీమేడ్స్,హ్యాండ్ బ్యాగ్స్,ఫుట్వేర్ లక్నోవి సమ్మర్ డ్రెస్సెస్,అమ్యూజ్మెంట్స్,ఫుడ్ కోర్ట్ అందుబాటులో ఉన్నాయని అన్నారు.సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఉంటాయని అన్నారు. మూడు నాలుగు, సంవత్సరాల పిల్లలకు ఉచితంగా ఎంట్రీ ఉంటుందని అన్నారు.15 అమ్యూజ్మెంట్స్ రైట్స్ ఉన్నాయని,150 వరకు స్టాల్స్ ఉన్నాయని అన్నారు. అమెజాన్ ఫ్రెష్ వాటర్ ఫిష్ టన్నల్ ఏర్పాటు చేశామని అందులో 300 రకాల చేపలను ప్రదర్శిస్తున్నామని అన్నారు. ఇందులో ప్రత్యేకంగా చెప్పుకునేది 60 కిలోల అతిపెద్ద ఎరైపామా చేపను ప్రదర్శిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ఎగ్జిబిషన్ మొత్తం 24 గంటలు సీసీ కెమెరా పర్యవేక్షణలో ఉంటుందన్నారు. ఇందులో దొరికే ఐటమ్స్ చాలా అందుబాటు ధరల్లో 50 శాతం డిస్కౌంట్ లో లభిస్తాయని అన్నారు.కావున పరిసర ప్రాంత ప్రజలు ఈ సమ్మర్ వెకేషన్ లో కుటుంబ సమేతంగా వచ్చి ఇక్కడ సందడి చేయాలని సూచించారు.మరిన్ని వివరాల కొరకు 8686864772 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

### శంషాబాద్ మండలం రామాంజపూర్ నుండి వేరుపడి బోటిగూడ ప్రతేక గ్రామ పంచాయతీగా ఏర్పడిన సందర్బంగా నూతన పంచాయతిగా విధులు నిర్వహించెందుకు ప్రారభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..





ప్రజావినికిడి, (శంషాబాద్): బోటిగూడ నూతన పంచాయతీ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభిచారు.బోటిగూడ గ్రామ ప్రజలు వారి సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నో ఏండ్ల బాధలు తిరాయని,వృద్ధులు, వికలాంగులు పింఛన్ డబ్బులకు,రేషన్ బియ్యనికి రామాంజపూర్ వెళ్లే అవస్థలు తప్పయని, దీనికి పూర్తిగా సహాయ,సహకారం అందజేసిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు,వారిని శాలువా,పూల మాలలాతో సత్కారిచారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామస్తులు పట్టు పట్టి బోటిగూడ గ్రామపంచాయతి గా ఏర్పాటు చేసుకొనందుకు వారికి అభినందనలు తెలిపారు,అందరూ ఐక్యత తో ఉండి వచ్చే ఎన్నికల్లో పోటీ లేకుండా ఏకగ్రీవంగా పంచాయతీ పాలకవర్గం ఎన్నుకోవాలని,చిన్న గ్రామాన్ని స్వచ్ఛ గ్రామం గా తీర్చిద్దికోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి ఎసిఎస్ చేర్మెన్ రవి గౌడ్,వైస్ చేర్మెన్ ప్రభు సాగర్,మాజీ జడ్పీటీసీ తన్వి రాజ్,ఎంపీడీఓ,ఎంపీ ఓ ఆఫీసర్ సెక్రటరీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వడగాలులపై హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్

**వడదెబ్బ మరణాలకు ఎక్స్ గ్రేషియో రూ.50 వేల నుంచి రూ.4 లక్షలకు పెంపు..**

**అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు,మజ్జిగ కేంద్రాలు.ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ల సరఫరా.**

**హీట్ వేవ్‌పై 12 విభాగాలతో సమీక్షించిన రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని,ఆమేరకు సంబంధిత శాఖలు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ ఏడాది -2025లో ఎండలు,వడగాలులు అధికంగా వీచే అవకాశం ఉందని, జూన్ వరకు కూడా అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని,ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై 12 సంబంధిత శాఖలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ,ఇండియన్ మెట్రాలాజికల్ శాఖ కలిసి సమగ్ర తెలంగాణ స్టేట్ హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ హెచ్ ఏ పి-2025 ను రూపొందించాయని ఇందులో భాగంగా . ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమించారని తెలిపారు.ఈ సందర్భంగా హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ -2025ను మంత్రి విడుదల చేశారు.
సమావేశంలో మంత్రిగారు మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల దృష్ట్యా చలివేంద్రాలలో త్రాగునీరుతోపాటు ఓఆర్ఎస్,మజ్జిగ ప్యాకెట్ల సరఫరా చేయాలని,సిఎస్ ఆర్ కింద వివిధ కంపెనీలు వీటిని సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, హైదరాబాద్,వరంగల్, ఖమ్మం,మహబూబ్‌నగర్,నిజామాబాద్, కొత్తగూడెం,మెదక్, కరీంనగర్ తదితర పట్టణ ప్రాంతాల్లో ప్రధానంగా దృష్టిసారించాలని సూచించారు.తెలంగాణలో 612 మండలాల్లో 588 మండలాలను వడగాలుల ప్రభావిత ప్రాంతాలుగా వర్గీకరించామని తెలంగాణ రాష్ట్రం గతనెల 15న హీట్‌వేవ్‌ను స్టేట్ స్పెసిఫిక్ డిజాస్టర్‌గా నోటిఫై చేశామని తెలిపారు.మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియోను రూ.50 వేల నుంచి నాలుగు లక్షలకు పెంచినట్లు తెలిపారు.వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అయినా కూడా అనుకోని పరిస్థితులలో ఎవరైనా చనిపోతే మానవతా దృక్పధంతో వ్యవహరించి తక్షణం ఎక్స్ గ్రేషియో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలకు సంబంధించిన సమాచారం,అధిక ఉష్ణోగ్రతల వేళ ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు,కూల్ వార్డుల ఏర్పాటు, ఆసుపత్రులలో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహణ వంటి అంశాలపై చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులలో ఓఆర్ఎస్ ప్యాకట్లను అందుబాటులో ఉంచాలని,ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖను మంత్రి ఆదేశించారు.
అదేవిధంగా వేడి ప్రదేశాలలో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్దతి అవలంభించేలా పరిశ్రమలకు సూచించాలని పరిశ్రమలు,వాణిజ్య శాఖకు సూచించారు.
ఘన వ్యర్థాల నిర్వహణా కార్మికులకు అవసరమైన విశ్రాంతి, త్రాగునీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,నీడ సదుపాయం వంటి వైద్య సౌకర్యాల అందుబాటు వంటి విషయాలలో దృష్టిసారించాలని కార్మిక సంక్షేమ శాఖకు సూచించారు. బస్టాండ్లు, మార్కెట్లు,పర్యాటక కేంద్రాలు,ప్రార్ధనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు,వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,ఎల్ ఇ డి స్క్రీన్ల ద్వారా ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థలు, మున్సిపాల్టీలు ముందుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ముఖ్యంగా పార్కుల వద్ద పక్షులు, వీధి జంతువుల కోసం నీటి సరఫరాను సమకూర్చాలని చెప్పారు.రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి. పంచాయితీరాజ్ శాఖల తరపున ప్రజలకు క్లోరినేట్ చేసిన త్రాగునీటిని సరఫరా చేయాలని, అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. అదేవిధంగా సమాచార శాఖ,మత్స్య, పశుసంవర్ధక శాఖ, రక్షిత మంచినీటి సరఫరా,అటవీ, విద్యుత్ శాఖల అధికారులకు మార్గదర్శనం చేశారు.
ఈ సమావేశంలో విపత్తుల నిర్వహణాశాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్,ప్రణాళికా శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా ఫైర్ సేఫ్టీ డీజీ నాగిరెడ్డి,ఐ%డ% పిఆర్ కమీషనర్ వినయ్‌కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్‌కుమార్,గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్,మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి శ్రీదేవి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ సృజన,తెలంగాణ ఐఎండి విభాగాధిపతి డాక్టర్ నాగరత్న,జిహెచ్ ఎం సీ కమీషనర్ ఆర్ వి కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కౌలే జగన్నాధం..

### విశ్వకర్మలను వెంటనే ఆదుకోవాలి.. విశ్వకర్మ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):మే2**
బీసీ కులాల జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాధం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగా చారి, రాష్ట్ర కోశాధికారి ఆవంచి మురళీధర్ చారి కమిటీ సభ్యులు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విశ్వకర్మల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి వివరించారు.వృత్తి లేక,ఉపాధిని కోల్పోయి సమాజంలో ఎంతో ఇబ్బంది పడుతున్న విశ్వ కర్మలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.50 సంవత్సరాలు నిండిన విశ్వ కర్మలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని,విశ్వ కర్మ ఫైనాన్స్ కార్పొరేషన్ నియమించి విశ్వకర్మలకు పాలక మండలి సభ్యులుగా నియమించాలన్నారు.నిరుపేద విశ్వ కర్మలకు ఇండ్ల ను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు.స్వర్ణ కారులపైన,కట్టే కోత మిషన్లపైన దాడులను వెంటనే అరికట్టాలని కోరారు.ఈ సమస్యల పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి న్యాయమైన కోరికలను తప్పకుండ నెరవేరుస్తానని మాటివ్వడం జరిగిందని కౌలే జగన్నాధం అన్నారు.

## నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం..



**ప్రజావినికిడి,(క్రొత్తపేట):**
కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జనాభా లెక్కలతో పాటు కులగణ చేస్తామని ప్రకటించడంతో,కేంద్ర ప్రభుత్వ చరిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ శుక్రవారం రోజు మారుతి నగర్ చౌరస్తాలో జిల్లా నాయకురాలు కాటా విజయ గౌడ్,కొత్తపేట డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షుడు తోట మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ అనంతరం వారు మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన 75 సంవత్సరాల నుంచి ఇప్పటివరకు కులగణన జరగలేదని, భారత ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్రం జనాభా లెక్కలు కులగణన చేయడానికి నిర్ణయం తీసుకున్నందున వారు హర్షం వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం చేసినటువంటి కులగణన విఫలం అయిందని తెలియజేశారు,కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిజమైన కులగణన చేపట్టి కులాలవారిగా ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మంచి రాజేష్, జంగారెడ్డి,వజీర్ కుమార్,అంబాల మల్లేష్, సత్యనారాయణ, సుందర్ నారాయణ, గట్టు మహేష్, పింకీ సింగ్,నాయికోటి ప్రదీప్ కుమార్,నందు యాదవ్,శివ నేత, చందు,తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన అతివేగం





రంగారెడ్డి **మే 2 ప్రజావినికిడి:** జిల్లా బొంగుళూరు సమీపంలో ఓఆర్ఆర్ ఎ గ్జిట్ నంబర్ 12 వద్ద కారు బోల్తా పడి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..యాచారం మండలం, నల్లవెల్లి గ్రామానికి చెందిన దేరంగుల తిరుమలేష్ (35), బ్రీజాకార్‌లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి నుంచి బొంగులూరు ఎగ్జిట్ 12 వద్దకు అతివేగంగా వస్తున్నాడు. కారు అదుపుతప్పడంతో డివైడర్‌ను ఢీకొట్టి, బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తిరుమలేష్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఆదిభట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# రైజర్స్ కథ ముగిసినట్టే

## ఏడో ఓటమితో ప్లేఆఫ్స్ సంక్లిష్టం -38 రన్స్ తేడాతో గుజరాత్ విజయం
## గిల్, బట్లర్ హాఫ్‌సెంచరీలు -పోరాడిన అభిషేక్





అహ్మదాబాద్: ప్లేఆఫ్స్ బెర్త్‌పై ఆశలను పెట్టుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గట్టి ఝలక్ తగిలింది. మిగిలిన ఐదు మ్యాచ్‌లను కచ్చితంగా గెలవాల్సిన వేళ.. శుక్రవారం గుజరాత్ టైటాన్స్ చేతిలో 38 పరుగుల తేడాతో చిత్తయ్యింది. దీంతో ఏడు ఓటముల కారణంగా ఆరు పాయింట్లతో ఉన్న కమిన్స్ సేన సాంకేతికంగా రేసులో ఉన్నా.. నాకౌట్ చేరడం దాదాపు అసాధ్యమే. అటు సొంతగడ్డపై ఆల్‌రౌండ్‌షో కనబర్చిన గిల్ బృందం 14 పాయింట్లతో రెండో స్థానానికి ఎగబాకింది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 224 పరుగులు చేసింది. గిల్ (38 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 76), బట్లర్ (37 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 64), సుదర్శన్ (23 బంతుల్లో 9 ఫోర్లతో 48) రాణించారు. ఉనాద్కట్‌కు మూడు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 186 పరుగులు చేసి ఓడింది. అభిషేక్ (41 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 74), క్లాసెన్ (23) మాత్రమే ఆకట్టుకున్నారు. ప్రసిద్ధ్, సిరాజ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ప్రసిద్ధ్ నిలిచాడు.

%అభిషేక్ ఒక్కడే..: భారీ ఛేదనలో రైజర్స్ స్థాయికి తగ్గట్టుగా ఆడలేకపోయింది. ఓపెనర్ అభిషేక్ మినహా మరే బ్యాటర్ ఆకట్టుకోలేదు. పేసర్ ప్రసిద్ధ్ షార్ట్ పిచ్ బంతులతో ఇబ్బందిపెట్టగా, స్పిన్నర్ రషీద్ మాత్రం ధారాళంగా పరుగులిచ్చుకున్నాడు. అభిషేక్ మెరుపులకు తొలి నాలుగు ఓవర్లలో జట్టు 45 పరుగులతో మెరుగ్గానే కనిపించింది. కానీ ఆ తర్వాత టైటాన్స్ బౌలర్లు కట్టడి చేయడంతో పవర్‌ప్లేలో 57 పరుగులకే పరిమితమైంది. అటు మరో ఓపెనర్ హెడ్ (20) ఐదో ఓవర్‌లో రషీద్ అద్భుత క్యాచ్‌తో వెనుదిరిగాడు. కాసేపటికే ఇషాన్ (13)ను పేసర్ కొట్జీ అవుట్ చేయగా మధ్య ఓవర్లలో రైజర్స్ మరింతగా ఇబ్బందిపడింది. అభిషేక్‌కు జతగా క్లాసెన్ క్రీజులో ఉన్నా పరుగులు రావడం కష్టమైంది. అభిషేక్ 28 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేశాడు. అటు చేయాల్సిన రన్‌రేట్ పెరుగుతుండడంతో భారీ షాట్‌కు వెళ్లిన అభిషేక్.. సిరాజ్ సూపర్ క్యాచ్‌తో వెనుదిరిగాడు. ఆ వెంటనే క్లాసెన్‌ను ప్రసిద్ధ్ అవుట్ చేయడంతో రైజర్స్ ఆశలు వదులుకుంది. దీనికి తోడు 17వ ఓవర్‌లో అనికేత్ (3), కమిందు (0)లను సిరాజ్ వరుస బంతుల్లో వెనక్కిపంపాడు. ఆఖర్లో నితీశ్ (21 నాటౌట్), కమిన్స్ (19 నాటౌట్) మెరుపులు ఓటమి అంతరాన్ని తగ్గించాయి.

చెలరేగిన టాపార్డర్: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌కు ఎప్పటిలాగే టాపార్డర్ నుంచి సహకారం లభించింది. ఓపెనర్ గిల్ సిక్సర్‌తో తొలి ఓవర్‌లోనే 11 పరుగులు సాధించిన టైటాన్స్.. మూడో ఓవర్‌లో సుదర్శన్ ఐదు ఫోర్లతో 20 పరుగులు అందుకుంది. అనంతరం గిల్ 4,4,6తో కమిన్స్ 17 రన్స్ సమర్పించుకున్నాడు. హర్షల్ ఓవర్‌లోనూ సుదర్శన్ నాలుగు ఫోర్లతో 18 రన్స్ రాబట్టాడు. దీంతో గుజరాత్ జట్టు పవర్‌ప్లేలో 82 పరుగులతో తమ అత్యధిక స్కోరును పూర్తి చేసింది. అనంతరం జోరు మీదున్న సుదర్శన్‌ను స్పిన్నర్ జీషన్ అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 87 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అటు గిల్ మాత్రం షమి ఓవర్‌లో 4,4తో 25 బంతుల్లోనే హ్యాట్రిక్ హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. అయితే 13వ ఓవర్‌లో తను రనౌట్ కావడంతో రెండో వికెట్‌కు 62 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. 17వ ఓవర్‌లో 6,4తో బట్లర్ 31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. తర్వాతి ఓవర్‌లోనే స్కోరు 200 దాటినా, ఆఖరి రెండు ఓవర్లలో టైటాన్స్ తడబడి బట్లర్, సుందర్, తెవాటియా (6), రషీద్ (0)ల వికెట్లను కోల్పోయింది. అయినా ఈ 12 బంతుల్లో 21 పరుగులతో ఫర్వాలేదనిపించింది.






## మళ్ళీ క్రికెట్ లో అడుగుపెట్టనున్న కపిల్ దేవ్!!

భారత క్రికెట్‌కు మరోసారి గర్వకారణమైన ఘట్టం ఎదురైంది. ఈసారి కొత్త రూపంలో 1983 ప్రపంచకప్ విజేత కెప్టెన్ కపిల్ దేవ్ తిరిగి క్రికెట్ ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. ఆయన రాబోయే %ట%20 ముంబై లీగ్ 2025 సీజన్ కోసం సోబో ముంబై ఫాల్కన్స్ జట్టుకు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. టోర్నమెంట్ ప్రారంభానికి కొన్ని వారాల ముందే ఈ ప్రకటన అధికారికంగా వెలువడింది. ప్రపంచ క్రికెట్‌లో గొప్ప ఆల్‌రౌండర్లలో ఒకరిగా పేరు పొందిన కపిల్ దేవ్, ఇప్పుడు తన అనుభవాన్ని, ప్రభావాన్ని ముంబై క్రికెట్‌కు అందించబోతున్నారు.ఈ సందర్భంగా కపిల్ దేవ్ మాట్లాడుతూ, "సోబో ముంబై ఫాల్కన్స్ తమ తొలి ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు వారితో కలిసి ఉండటం నాకు గౌరవంగా ఉంది" అంటూ భావోద్వేగంగా స్పందించారు. సోబో ముంబై ఫాల్కన్స్ యజమాని అమీత్ హెచ్ గధోక్ కూడా ఈ విషయంపై స్పందిస్తూ, కపిల్ దేవ్ జట్టులో చేరటం వల్ల వారి జట్టుకు గొప్ప ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. "అతని అద్భుతమైన వారసత్వం, అపారమైన అనుభవం జట్టుకు మార్గనిర్దేశక శక్తిగా మారుతాయి" అని పేర్కొన్నారు. 20 ముంబై లీగ్ మూడవ ఎడిషన్ ఈ నెల మే 26 నుంచి ప్రారంభమై జూన్ 8 వరకు ముంబైలోని ప్రఖ్యాత వాంఖడే స్టేడియంలో జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు మొత్తం 20 మ్యాచ్‌లలో తలపడనున్నాయి. ఇప్పటికే రోహిత్ శర్మను ఈ లీగ్‌కు బ్రాండ్ ఫేస్‌గా ఎంపిక చేయగా, సూర్యకుమార్ యాదవ్, అజింక్య రహానే, శార్దూల్ ఠాకూర్, శివం దుబే, పృథ్వీ షా వంటి భారత క్రికెట్ స్టార్ ప్లేయర్లు లీగ్‌ను మరింత రంజకంగా మార్చనున్నారు.ఈ టోర్నమెంట్ మొత్తం జియో హాట్‌స్టార్, స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా ప్రసారమవుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులందరికీ ఇది ఒక క్రికెట్ పండుగగా మారనుంది. కపిల్ దేవ్ లాంటి దిగ్గజం మళ్లీ క్రికెట్‌కు దగ్గరయ్యారు అనడం సంతోషకరం. ఇది యువ క్రికెటర్లకు ప్రేరణగా నిలిచే అవకాశముంది.

## గర్ల్ ఫ్రెండ్‌ను పరిచయం చేసిన ధానవ్



భారత మాజీ విధ్వంసక ఓపెనర్ శిఖర్ ధావన్ తన ప్రేయసిని లోకానికి పరిచయం చేశాడు. ఐర్లాండ్ కు చెందిన సోఫీ షైన్ తన గర్ల్ ఫ్రెండ్ అని తాజాగా ఒక పోస్టులో ఆమెతో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేశాడు. దాని కింద మైలవ్ అని రాశాడు. దీంతో వీరిద్దరి మధ్య ఉన్న ఊహాగానాలకు చెక్ పడింది. గత చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా సోఫీతో కలిసి ధావన్ చమక్కుమన్నాడు. దీంతో ఆమె ఒక్క సారిగా టాక్ ఆఫ్ ద టౌన్ అయింది. ఆమె ఎవరా..? అని చాలామంది సెర్చ్ చేశారు. ఐర్లాండ్ కు చెందిన వ్యక్తి అని అప్పట్లోనే చాలామంది కనిపెట్టేశారు. అయితే దీనిపై ఇప్పటివరకు ధావన్ ఎలాంటి సమాధానం చెప్పలేదు. ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో కూడా ఇదే విషయంపై ఒక ప్రశ్న ఎదురుకాగా, తెలివిగా ఆన్సర్ చెప్పిన ధావన్ సోఫీ గురించి వెల్లడించలేదు. తన రూంలో ఉన్న అత్యంత అందమైన వ్యక్తి తన గర్ల్ ఫ్రెండేనని చెప్పాడు. అయితే ఆమె పేరును వెల్లడించలేదు. అయితే తాజాగా తన గర్ల్ ఫ్రెండ్ గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ప్రపంచానికి చాటేలా చేశాడు. గత చాంపియన్స్ ట్రోఫీకి ఐసీసీ తరపున అంబాసిడర్ గా నియామకమైన ధావన్.. దుబాయ్ లో ఉన్న భారత జట్టును కలుసుకునేందుకు వచ్చాడు. అప్పట్లో సోఫీ తళుక్కుమనగా, మిస్టరీ వుమెన్ అని ఆమె గురించి చాలా చర్చ జరిగింది. అప్పటి నుంచి దీనిపై ధావన్ సైలెంట్ గానే ఉన్నాడు. అయితే తాజాగా సోషల్ మీడియాలో పోస్టుతో దీనిపై ధావన్ క్లారిటీ ఇచ్చాడు. దీనిపై అటు సోఫీతోపాటు ఇటు క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ కూడా లైకిచ్చాడు. ఇక సోఫీ షైన్ కు ఇన్‌స్టాగ్రామ్‌లో 134%ఖ% ఫాలోవర్లు ఉండగా, లింక్డ్ఇన్ ప్రొఫైల్ ప్రకారం ఆమె 2018 నుండి నార్తర్న్ ట్రస్ట్ కార్పొరేషన్‌లో పని చేస్తోంది. ప్రస్తుతం ప్రొడక్ట్ కన్సల్టేషన్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తోంది. ఆమె ఐర్లాండ్‌లోని లిమెరిక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి మార్కెటింగ్ అండ్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీని పూర్తి చేసింది.



## షూటర్ ముఖేష్‌కు స్వర్ణం

జాతీయ షూటింగ్ చాంపియన్‌షిపలో గుంటూరు యువ షూటర్ నేలవల్లి ముఖేష్ పసిడి పతకం కొల్లగొట్టాడు. శుక్రవారం భోపాల్‌లో జరిగిన ఈ పోటీల్లోని 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలో ముఖేష్ 600కు గానూ 586 పాయింట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. సమీర్ (హరియాణా) రజతం, సాహిల్ చౌధురి (మధ్యప్రదేశ్) కాంస్య పతకాలు దక్కించుకున్నారు.

# మనిషి జీవానికి మూలం జలం..






ప్రజావినికిడి,(షాద్ నగర్): మనిషి జీవానికి మూలం జలం అలాంటి జలాన్ని గ్రామస్తుల తో పాటు దారిన పోయే వారి కి ఎంతో మందికి దాహార్తిని తీర్చే అద్భుతమైన కార్యక్రమాన్ని వారి తండ్రిగారైన కీర్తిశేషులు ఇస్నాతి కృష్ణయ్య 5 వ వర్ధంతి సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో పాటు గత 62 రోజులుగా గ్రామంలో నిరంతరం అంబలి వితరణ కార్యక్రమాన్ని తన సొంత ఖర్చులతో చేపట్టడం జరిగింది. అదే విధంగా శుక్రవారం రోజు మరొక ప్రాంతంలో అంబలితోపాటు మజ్జిగ అలాగే మంచినీరు చలివేంద్రాన్ని ఏర్పాటు చేపట్టిన గంగాధర్ కు గ్రామస్తులు అంత హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.అనంతరం గంగాధర్ మాట్లాడుతూ,ఊరికి సేవ చేయడం అంటే కన్న తల్లిదండ్రులకు సేవ చేయడంతో సమానమని భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని దీనికి సహకరిస్తున్న గ్రామస్తులు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ రాబోవు రోజులలో మరిన్ని కార్యక్రమాలు నా శక్తి మేరకు మా గ్రామానికి చేయగలనని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## ఎ స్టార్ ఈజ్ బార్న్ సినిమా నుండి "నా గతమే" సాంగ్ ను విడుదల చేసిన డైరెక్టర్ చందు మొండేటి..!!



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** టాలీవుడ్ సినిమా పరిశ్రమ కొత్తవారికి ఎప్పుడు స్వాగతం పలుకుతూ ఉంటుంది. పవన్ కళ్యాణ్ హీరోగా పరిచయం అవుతున్న సరికొత్త సినిమా "ఏ స్టార్ ఈజ్ బార్న్"వీజే సాగర్ కథ,కథనం,మాటలు, దర్శకత్వం అందిస్తున్నారు.సి.రవి సాగర్ %డ %వి జె సాగర్ నిర్మాణ సారథ్యంలో సి ఆర్ ప్రొడక్షన్స్,వి జె ఫిల్మ్ ఫ్యాక్టరీ నుంచి తెరకెక్కుతున్న ఈ సినిమా ద్వారా ప్రియా పాల్,నేహా శర్మ,ఊహ రెడ్డి ముగ్గురు నూతన కథానాయికలు తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. క్యారక్టర్ ఓరియంటెడ్ కాన్సెప్ట్ తో పక్కా కల్ట్ కమర్షియల్ ఎంటర్టైన్మెంట్ సినిమాగా రాబోతున్న ఈ సినిమా నుండి "నా గతమే" సాంగ్ ను డైరెక్టర్ చందు మొండేటి విడుదల చేశారు.ఈ సందర్భంగా దర్శకుడు చందు మొండేటి మాట్లాడుతూ, "నా గతమే సాంగ్ బావుంది,పోస్టర్స్, ప్రోమోస్ ఆకట్టుకునేలా ఉన్నాయి.ఈ సినిమా సక్సెస్ అయ్యి చిత్ర యూనిట్ సభ్యులందరికి మంచి గుర్తింపు రావాలని కోరుకుంటున్నాను" అన్నారు.తెలంగాణలోని వనపర్తి,కొల్లాపూర్, సోమశిల,జడ్చర్ల పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుపుకున్న ఈ సినిమాలో 93 మంది కొత్త నటీనటులు నటిస్తుండడం విశేషం. ప్రముఖ సంగీత దర్శకుడు సునీల్ కశ్యప్ సంగీతం అందిస్తుండటం విశేషం.త్వరలో ఈ చిత్ర టీజర్,ట్రైలర్ విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు. యువతతో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ కు నచ్చే అనేక ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉండబోతున్నాయి.

## బాకాసుర రెస్టారెంట్ పోస్టర్ విడుదల




కొన్ని రోజులుగా కమెడియన్ ప్రవీణ్ రెస్టారంట్‌ను ప్రారంభించనున్నారనే వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. అయితే ఇదంతా ఓ సినిమా కోసమేనని క్లారిటీ వచ్చేసింది. ఆయన ఏ బిజినెస్ ప్రారంభించడం లేదు. అది సినిమా పేరు మాత్రమే. ఈ విషయాన్ని తెలుపుతూ 'బకాసుర రెస్టారెంట్' ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. కమెడియన్ ప్రవీణ్, వైవా హర్ష ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్'. శుక్రవారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్, ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రం ఎస్‌జే మూవీస్ పతాకంపై రానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు మాట్లాడుతూ.. హంగర్ కామెడీ ఎంటర్-టైనర్‌గా ఈ చిత్రం రానుందన్నారు. ప్రవీణ్ కెరీర్‌లోనే గుర్తుండిపోయే చిత్రమవుతుందన్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుందన్నారు.

## శ్రీనిధి మొత్తానికి కొట్టేసింది..!



హీరోయిన్ గా ఛాన్స్ రావడం ఒక ఎత్తైతే కెరీర్ ని సక్సెస్ పాత్ లో నడిపించడం అనేది చాలా ఇంపార్టెంట్. ఈ క్రమంలో కొందరు భామలు ఎంత ఊపు మీద వచ్చారో అదే ఊపులో బయటకు వెళ్తారు. ఐతే కెరీర్ ని కన్ సిస్టెంట్ సక్సెస్ లను మెయిన్ టైన్ చేయాలంటే చాలా ఫోకస్ గా ఉండాలి. ఒకటి రెండు సినిమాలు చేసి ఆ తర్వాత ఇష్టం వచ్చినట్టుగా చేస్తే జనాలు కూడా పట్టించుకోవడం మానేస్తారు. ఫ్లాప్ పడిన తర్వాత ఎప్పుడెప్పుడు సక్సెస్ వస్తుందా అనే హోప్ తో పనిచేస్తుంటారు. పాన్ ఇండియా హిట్ కొట్టినా సరే ఒక ఫ్లాప్ పడితే మాత్రం రిస్క్ లో పడినట్టే. తిరిగి హిట్ కొట్టేదాకా కాస్త కంగారు ఉంటుంది.


ఐతే అలాంటి ఒక సందర్భం నుంచి హిట్ తో ట్రాక్ లోకి వచ్చింది శ్రీనిధి శెట్టి. కె.జి.ఎఫ్ లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలో హీరోయిన్ గా నటించిన ఈ అమ్మడు ఆ సినిమాల్లో క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంది. కె.జి.ఎఫ్ 1, 2 హిట్ తర్వాత వెంటనే ఐదారు ఛాన్స్ లు పట్టేస్తుందని అనుకున్నారు. కానీ అది కుదరలేదు. బహుశా అమ్మడే కావాలని తనకు నచ్చిన కథ కోసం వెయిట్ చేసి ఉండొచ్చు. ఐతే కె.జి.ఎఫ్ తర్వాత ఏరి కోరి చియాన్ విక్రమ్ తో కోబ్రా సినిమా చేసింది శ్రీనిధి శెట్టి. ఆ సినిమా ఫలితం అమ్మడికి షాక్ ఇచ్చింది. సూపర్ హిట్ కథలను వదిలి విక్రం సినిమా అయితే వర్క్ అవుట్ అవుతుంది అనుకున్న అమ్మడికి మైండ్ బ్లాక్ అయ్యింది. అందుకే మళ్లీ డైలమాలో పడింది. ఐతే తెలుగు నుంచి ఇదివరకు వచ్చిన ఛాన్స్ లు కాదన్న ఈ బ్యూటీ సిద్ధు జొన్నలగడ్డతో తెలుసు కదా సినిమాకు ఓకే చెప్పింది. ఆ సినిమా టైంలోనే నాని హిట్ 3 కి సెలెక్ట్ అయ్యింది. విచిత్రం ఏంటంటే తెలుసు కదా ఇంకా రిలీజ్ కాలేదు కానీ హిట్ 3 రిలీజై సక్సెస్ టాక్ సొంతం చేసుకుంది.నాని ఈమధ్య ఏ సినిమా చేసినా కూడా అదిరిపోతుంది. శైలేష్ కొలను డైరెక్షన్ లో హిట్ 3 అంటూ మరో విధ్వంసం సృష్టించాడు నాని. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించిన శ్రీనిధి శెట్టికి లక్ కలిసి వచ్చింది. మొత్తానికి కోబ్రా తో షాక్ తిన్న శ్రీనిధి హిట్ 3 తో హిట్ ట్రాక్ ఎక్కింది. నెక్స్ట్ సిద్ధు తో తెలుసు కదా సినిమా లైన్ లో ఉంది. తప్పకుండా ఈ కాంబో సంథింగ్ స్పెషల్ గా ఉంటుందని చెప్పొచ్చు.

## రెండు ఓటిటిల్లోకి ఓదెల-2 మూవీ




ఇటీవల విడుదలైన 'ఓదెల 2' మూవీ ఓటిటిలోకి వచ్చేసింది. తమన్నాతో పాటు హెబ్బాపటేల్, వశిష్ట ఎన్ సింహా, మురళీ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ మూవీకి డైరెక్టర్ సంపత్ నంది కథను అందించాడు. ఈ మూవీకి అశోక్ తేజ దర్శకత్వం వహించాడు. ప్రేతాత్మకు, నాగసాధువుకు మధ్య పోరాటం నేపథ్యంలో సంపత్ నంది ఈ కథను రాసుకున్నారు. ఈ నెల 17న రిలీజైన ఈ మూవీ లో ప్రతి ఒక సీన్ డైలాగ్.. భయనకం గానే ఉన్నాయి. ప్రేక్షకులు కూడా బాగా ఎంజాయ్ చేశారు. ముఖ్యంగా తమన్నా ఎంట్రీ ఇచ్చిన తర్వాత కథలో కొంత వైవిధ్యం కనిపిస్తుంది. మునుపెన్నడూ చూడని విధంగా తమన్న తనలోని కొత్త కోణాని చూపించింది. మొదటి భాగంలో కొంత అడల్ట్ కనిపించినప్పటికి.. ఈ రెండో భాగం మాత్రం చాలా డీసెంట్‌గా తీశాడు. కానీ కొంత మంది రొటీన్ స్టోరీలైన్‌తో పాటు ప్రేతాత్మతో నాగసాధువు పోరాటాన్ని పవర్‌ఫుల్‌గా చూపించలేకపోయాడు డైరెక్టర్ అంటూ కామెంట్స్ వినిపించాయి. అయినప్పటికి నాగసాధువుగా తమన్నా యాక్టింగ్‌కు మాత్రం ప్రశంసలు దక్కాయి.ఇక తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ క్షి రిలీజ్ కు సిద్ధం అయింది. ఓదెల 2 మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్నది. ఈ నెల 16 నుంచి మూవీ స్ట్రీమింగ్ కానున్నట్లు- సమాచారం. దీని గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అయితే అమెజాన్ ప్రైమ్‌తో పాటు- ఆహా ఓటీటీలోనూ ఓదెల 2 మూవీ స్ట్రీమింగ్ కానుంది. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

## నటనకు గుడ్‌బై చెప్పేస్తానేమో : అజిత్



కోలీవుడ్ స్టార్ హీరో, పద్మ భూషణ్ అజిత్ కుమార్ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. ఆయన నటించిన చాలా సినిమాలు తెలుగులో రిలీజై ప్రేక్షకులని ఎంతగానో అలరించాయి. ఇటీవల అజిత్ సినిమాల కన్నా కూడా మోటార్ రేసింగ్ పై ఎక్కువగా దృష్టి సారించాడు. మోటర్ రేసింగ్‌లో తల ఎన్నిసార్లు గాయపడ్డా కూడా దానిని వీడడం లేదు. అయితే తాజాగా ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు అభిమానుల్లో ఆందోళన కలిగిస్తుంది. ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. నేను ఎప్పుడు నటన నుండి వైదొలుగుతానో తెలియదు. బలవంతంగా వీడాల్సి రావచ్చు. నేను ఏ విషయాన్నైన కూడా తేలికగా తీసుకోకూడదు అనుకుంటు-న్నా. ప్రేక్షకులు నా నటన గురించి ఫిర్యాదు చేస్తారేమో, అప్పుడు వైదొగలగక తప్పదు. ఒకవేళ నన్ను అంతా ఆదరిస్తున్నప్పుడే తప్పుకుంటానేమో. జీవితం చాలా విలువైనది. నేను నా కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. నా స్నేహితులు క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. అలాంటి వారిని చూసినప్పుడు జీవితం విలువ ఏంటో అర్థమవుతుంది. సమయాన్ని వృధా చేయకుండా నా లైఫ్‌లోని ప్రతిక్షణాన్ని ఆస్వాదించాలని అనుకుంటున్నా అని అజిత్ అన్నారు. తాను యాక్సిడెంటల్ స్టార్ అని అన్నాడు. రంగుల ప్రపంచంలో భాగం కావాలని తాను ఎప్పుడూ ఎ÷-లాన్ చేసుకోలేదని అనుకోకుండా నటు-డయ్యానంటూ అజిత్ అన్నారు. నటనపై ఎప్పుడు దృష్టి పెట్టలేదు. యాక్సిడెంటల్ స్టార్‌ని నేను. స్కూల్ చదువుల తర్వాత ఆటోమొబైల్ రంగంలో పని చేసాను??? అని అజిత్ తెలిపారు. 18 ఏళ్లు ఉన్నపుడు రేసింగ్ స్టార్ట్ చేశాను. రేసింగ్ ఖర్చుతో కూడుకున్న పని అవ్వటంతో మా అమ్మానాన్నలు ఆర్థికంగా నాకు అంతగా సపోర్ట్ చేయలేకపోయారు. అయిన నేను వెనక్కి తగ్గలేదు. ఓ రోజు నేను రేస్ ట్రాకులో ఉండగా.. మోడల్ కోఆర్డినేటర్ నా దగ్గరకు వచ్చి మోడలింగ్‌లో ఆసక్తి ఉంటే తనను కలవమని ఓ కార్డ్ ఇచ్చి వెళ్లాడు. రేసింగ్ కోసం డబ్బులు వస్తాయి కాబట్టి ఓకే చెప్పాను. మోడలింగ్‌లో వచ్చిన డబ్బుల్ని రేసింగ్ కోసం వాడేవాడిని. ఓ సారి తెలుగు సినిమా ఆడిషన్‌కు కాల్ రాగా, నాకు తెలుగు రాదు కాబట్టి నేర్చుకున్నా. మా కుటు-ంబానికి సినిమాలతో అస్సలు సంబంధం లేదు కాబట్టి వారు భయపడ్డారు. వారికి నచ్చజెప్పి సినిమాల్లోకి వెళ్లా. వ్యాపారంలో బాగా దెబ్బతినటం వల్ల నేను సినిమాల్లోకి వచ్చాను.. నా యాస కారణంగా కూడా చాలా విమర్శలు కూడా ఎదుర్కొన్నాను. పట్టు-దలతో అన్నిటిపై పట్టు- సాధించాను. సినిమాల విషయంలో ఎంతో నిజాయితీగా ఉన్నాను అంటూ అజిత్ పేర్కొన్నారు.

## విజయ్ దేవరకొండ 'కింగ్డమ్' నుంచి అదిరిపోయే పోస్టర్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్డమ్'. జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ ఈ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో విజయ్ సరసన యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ మూవీలో రౌడీ బాయ్ సరికొత్త లుక్ లో కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్, ఇంటెన్స్ టైటిల్ టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ నెల 29న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి మరో వైల్డ్ పోస్టర్‌ను విడుదల చేశారు. కింగ్డమ్ మాసం పరిపాలించడానికి సిద్ధంగా ఉంది అనే క్యాప్షన్‌తో కొత్త పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక, ఈ చిత్రంపై రౌడీబాయ్ ఫ్యాన్స్ చాలా ఆశలుపెట్టుకున్నారు. ఇటీవల కాలంలో ఆయన నటించిన సినిమాలు బాక్సాఫీస్ దగ్గర తీవ్రంగా నిరాశపరచడంతో ఈ సినిమాతో స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరు కుంటున్నారు.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613